జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 8 జూలై 2025 పేజీలు : 10



## శ్రీశైలంకు భారీగా వరద పోటు..



# పుట్టగొడుగుల్ల పుట్టుకొస్తున్న ప్రైవేటు ఆసుపత్రిలు




- నిమ్మకు నిరీత్తినట్టు వ్యవహరిస్తున్న వైద్య అధికారులు
- ప్రయివేట్ ఆసుపత్రుల్లో దళారుల దందా
- ప్రాణాలకు విలువ లేదు
- డబ్బులు ఇస్తే దేనికైనా తెగిస్తున్న డాక్టర్లు
- అబార్షన్ ల పేరుతో వేలల్లో వసూలు
- గాయత్రి ఆసుపత్రి డాక్టర్ నిర్వాకం
- తాజాగా భువనగిరి పట్టణం లో ని గాయత్రి ఆసుపత్రి లో ఇద్దరు మహిళలకు అబార్షన్
- లింగ నిర్ధారణ అబార్షన్ చేసిన పేషెంట్ లను అబ్జర్వేషన్లో ఉంచిన డాక్టర్ శివ కుమార్ ను రెడ్ హ్యాండ్ గా పట్టుకొని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించిన పోలీసులు
- లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన శ్రీలక్ష్మి నర్సింహా దయాగ్నోస్టిక్ సెంటర్ ను సీజ్ చేసిన పోలీసులు
- డిప్యూటీ డి ఎం హెచ్ ఒ ఆధ్వర్యంలో కొనసాగుతున్న విచారణ




## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి



మార్క్ చేసిన ఫిర్యాదులను తిరిగి కింది స్థాయికి మార్క్ చేయకుండా ప్రత్యక్షంగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## పెండింగ్ స్కాలర్షిప్ లు విడుదల చేయాలి




ఆరేళ్లుగా పెండింగ్ లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి పేద విద్యార్థులకు విద్య దూరం కాకుండా కాపాడాలంటూ సోమవారం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పలు కళాశాల విద్యార్థులు భారీ ఎత్తున తరలివచ్చి పట్టణంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యా అవకాశాలు అందించడానికి భారత రాజ్యాంగం కల్పించిన హక్కు ...

# శ్రీశైలంకు భారీగా వరద పోటు..



-గేట్లు ఎత్తేందుకు సిద్ధమైన అధికారులు..



**నిడమనూరు,జూలై07(ప్రజాజ్యోతి):**కృష్ణా నది పరివాహక ప్రాంతంలో వర్షాలు కురియడంతో శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద పోటెత్తింది. ఆల్మట్టి డ్యాం నుంచి దిగువకు భారీగా నీటిని విడుదల చేయడంతో దిగువన ఉన్న ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి. శ్రీశైలం ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో ప్రాజెక్ట్ నిండుకుండలా మారింది. దాంతో గేట్లు ఎత్తేందుకు అధికారులు సిద్ధమైయ్యారు.-కర్ణాటకలోని ఆల్మట్టి డ్యామ్ నుంచి దిగువకు 1,06,070 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఆల్మట్టి డ్యాం కు లక్ష రెండువేల 14 క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదు అవుతుంది. 30.85 టీఎంసీల నీటి నిల్వ ఉండగా 99,933 క్యూసెక్కులు నమోదయ్యింది.అదే విధంగా జూరాల ప్రాజెక్టుకు లక్ష 13వేల క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో వస్తుండగా 12 గేట్లు ఎత్తి 79,920 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అదేవిధంగా జల విద్యుత్ కేంద్రాల ద్వారా 29,296 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ కేంద్రంలో 11 యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 1,86, 212 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో వస్తుంది. కాగా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు పదివేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండగా జల విద్యుత్ కేంద్రాల ద్వారా 67,740 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. ఇదిలా ఉండగా శ్రీశైలం ప్రాజెక్ట్ నిండుకుండల మారింది. మంగళవారం శ్రీశైలం ప్రాజెక్ట్ గేట్లు ఎత్తేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు

# మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు




**మునుగోడు: జూలై, 07,( ప్రజా జ్యోతి) న్యూస్...**మునుగోడు మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మేడి శంకర్ మాదిగ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ భవనం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు, ఇన్చార్జి మేడి శంకర్ మాదిగలు మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో మాదిగల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విజయాన్ని గుర్తు చేస్తూ ఆయన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఉద్యమంలో భాగంగా తొమ్మిది శాతం రిజర్వేషన్ సాధించి మాదిగ, ఉపకులాలకు భవిష్యత్తులో బంగారు బాట వేసిన ఆయన ఘనతను చాటారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దుబ్బ గోపాల్,పందుల మల్లేష్, పందుల పర్వతాలు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నూతన కమిటీ మండలఅధ్యక్షుడు పందుల అంజయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి పందుల లక్ష్మణ్,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సింగపంగ నరసింహ, పందుల వెంకన్న,పట్టణ అధ్యక్షుడు బోయపర్తి యాదయ్య,పట్టణ జనరల్ సెక్రటరీ సింగపంగ నరేష్,పందుల అశోక్, పురుషోత్తం మాదిగ ఉద్యోగ సంఘం మండల అధ్యక్షుడు దుబ్బ పురుషోత్తం,మాజీ ప్రజా ప్రతినిధులు పందుల భాస్కర్,పందుల నరసింహ, జగ్జీవన్ రామ్ యువజన సంఘం అధ్యక్షుడు దుబ్బ రవి వర్మ, , ఎమ్మార్పీఎస్ నాయకులు, పందుల లింగస్వామి, పందుల నరేష్, పందుల వినయ్, ఏర్పుల ప్రవీణ్, జీడిమడ్ల నరసింహ, ఇరుగు బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.రి

# అక్రమ ఇసుక ట్రాక్టర్ ట్రాలీ స్వాధీనం



**మిర్యాలగూడ, జూలై 07,(ప్రజాజ్యోతి):** మండలంలోని ఆలగడప శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ట్రాలీని స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు మూసి వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారంతో పట్టుకునేందుకు వెళ్లిన పోలీస్ సిబ్బందిని చూసి ట్రాక్టర్ డ్రైవర్ ట్రాలీని అక్కడే విడిచి, ఇంజన్ తో ఉడాయించడంతో ట్రాలీని స్టేషన్ కు తరలించి, విచారణ జరపగా అట్టి ట్రాక్టర్ డ్రైవర్ ఆలగడప గ్రామానికి చెందిన కత్తుల జగన్ గా గుర్తించి అతనిపై, ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా మొహరం పండుగ వేడుకలు.



**నడిగూడెం, జూలై 7, ప్రజా జ్యోతి:** మండల కేంద్రంతోపాటు వల్లాపురం సిరిపురం కరివిరాల గ్రామాలలో మొహరం పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. హిందూ ముస్లిం ఐక్యతకు చిహ్నమని తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమిషన్ సభ్యులు తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ అన్నారు. మొహరం పండగ పురస్కరించుకొని బారేమామ్ ను భక్తిశ్రద్ధలతో ప్రతి ఇంటికి తిప్పుతూ హిందూ ముస్లిం సోదర భావంతో నిలిచే మొహరం పండుగను నిర్వహించి పీర్ల సందడి చేశారు. మొహరం పండుగ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం విజయవంతమైనట్లు కమిటీ సభ్యులు ఎస్ కే రఫీ, జాన్ షరీఫ్, మోసిన్, జావిద్, నజీర్, మైను, ఆసిఫ్, తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందోత్సవాలతో జరుపుకున్నారు

## చిలుకూరు మండలం జెర్రిపోతుల గూడెం గ్రామంలో ఘనంగా చివరి రోజు మొహరం వేడుకలు



**చిలుకూరు మండలం, జూలై 07 (ప్రజాజ్యోతి)** మండల పట్టణ వ్యాప్తంగా మొహరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని జెర్రిపోతుల గూడెం గ్రామంలో సోమవారం మొహరం పండుగను పురస్కరించుకొని పీర్లకోటంలో ముస్లింలతో కులమతాలకు అతీతంగా కలిసి ప్రార్థనలు చేశారు . ఈ సందర్భంగా ఘనంగా హుస్సేన్, పీర్లకు పువ్వులమాలలు వేశారు. అలాగే కొబ్బరి కుడుకలు సాంబ్రాణి అందించారు. కార్యక్రమంలో షేక్ నజీర్, సర్దార్ బడే సాహెబ్ ముజేవర్, మౌలానా బషూర్ షరీఫ్, ముస్లిం సోదరులు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బెల్ట్ షాప్ పై పోలీసుల దాడి, 59 లీటర్ల మద్యం బాటిళ్ళ పట్టివేత




**మిర్యాలగూడ, జూలై 07,(ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ మండలంలోని రవీందర్ నగర్ లో హోటల్ పేరిట అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాప్ దాడి చేసి 59 లీటర్ల మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. రైల్వే స్టేషన్ కి వెళ్లే దారిలో శబరిష హోటల్లో గత కొంతకాలంగా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారం తో సిబ్బందితో కలిసి తనిఖీ చేయగా 31 లీటర్ల వివిధ బ్రాండ్ల బీరు బాటిల్లు, 28 లీటర్ల వివిధ బ్రాండ్ల విస్కీ బాటిల్ స్వాధీనం చేసుకుని, హోటల్ యజమాని బాణాల శ్రీనివాస్ రెడ్డి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

# పెండింగ్ స్కాలర్షిప్ లు విడుదల చేయాలంటూ



ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల భారీ ర్యాలీ
సబ్ కలెక్టరేట్ ముందు ధర్నా



**మిర్యాలగూడ, జులై 07,(ప్రజాజ్యోతి):** ఆరేళ్లుగా పెండింగ్ లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి పేద విద్యార్థులకు విద్య దూరం కాకుండా కాపాడాలంటూ సోమవారం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పలు కళాశాల విద్యార్థులు భారీ ఎత్తున తరలివచ్చి పట్టణంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యా అవకాశాలు అందించడానికి భారత రాజ్యాంగం కల్పించిన హక్కు స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ లు అని అన్నారు. ఇది విద్యార్థుల హక్కేగాని ఎవరి బిక్ష కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత ఆరు సంవత్సరాల నుండి 8000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు రాకపోవడంతో బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లే అవకాశాన్ని కోల్పోతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన పెండింగ్ స్కాలర్షిప్లను విడుదల చేయడం లో పూర్తిగా విఫలమైందన్నారు. సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ అందకపోవడంతో కళాశాలలకు విద్యార్థులు ఆ మొత్తాన్ని చెల్లించలేక మధ్యలోనే విద్యకు దూరమయ్యే పరిస్థితి దాపురించిందన్నారు. కళాశాల ఫీజులు కట్టేందుకు కొంతమంది విద్యార్థులు అప్పుల పాలు అవుతుండగా మరి కొంతమంది పార్ట్ టైం ఉద్యోగాలు చేస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ సకాలంలో ప్రభుత్వాల అందించకపోవడంతో కళాశాలలో కూడా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నాయి అన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల బాధలు తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్, డివిజన్ కమిటీ అధ్యక్షుడు జగన్ నాయక్, న్యూ మాన్, ప్రసన్న, సంపత్, అనిల్, అఖిల్, కోటేష్, సాయి, మణి, బన్నీ తరుణ్ కిరణ్ వెంకటేష్ రఘు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని కులాల మతాల కలయికే భారతదేశం.



మార్కెట్ కమిటీ చైర్మన్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్...

**నడిగూడెం, జులై 7, ప్రజా జ్యోతి:** అన్ని కులాలు మతాలు వారు భిన్నత్వంలో ఏకత్వంగా కలిసి ఉండేదే భారతదేశమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుధీర్ అన్నారు సోమవారం మండల కేంద్రంలో ముస్లింల మొహరం పండుగ సందర్భంగా పాత మసీద్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని కులాలు అన్ని మతాలవారు కలిసిమెలిసి సోదర భావంతో పండగలు నిర్వహించుకోవడం గౌరవించుకోవటం కొనసాగించటం మంచి పరిణామన్నారు అందరూ కలిసి ఉంటేనే గ్రామాలు అని కులాల వారిని మతాలని గౌరవించుకుంటే దేశం అభివృద్ధి చెందుతుందని చైర్ పర్సన్ తెలిపారు ఎంతోమంది త్యాగమూర్తులు మన కోసం బౌ తరాల కోసం వారి జీవితాలను త్యాగాలు చేశారని వారి త్యాగాలను వృధా చేయవద్దని ఆమె కోరారు గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు కార్యక్రమంలో వల్లపు శ్రీను గోపి రఫీ జావిద్ ఆసిఫ్ జానీ ముస్తకిం మైను సుభాని నజీర్ కరీం రంగయ్య మేకల వీరబాబు రాజు నవీన్ కుమార్ ఉదయ్ భాస్కర్ వీరేశం వేంకన్న మహేష్ ముస్లిం సోదరులు సోదరీమణులు గ్రామస్తులు పాల్గొని తదితరులు ఉన్నారు...

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు



కోదాడలో అవినీతి రహిత పాలన అందిస్తున్న ఘనత ఉత్తం దంపతులది
చౌకబారు విమర్శలను మాజీ ఎమ్మెల్యే మానుకోవాలి
ఉమ్మడి నల్లగొండ జిల్లా మలిదశ ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ

**కోదాడ టౌన్,జూలై 7 (ప్రజా జ్యోతి):** కోదాడ అభివృద్ధిని ఓర్వలేక చౌకబారు విమర్శలను చేయడం మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ కు తగదని ఉమ్మడి నల్లగొండ జిల్లా మలిదశ ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కోదాడ గంజాయి అడ్డాగా మారింది అంటూ మల్లయ్య యాదవ్ చేసిన విమర్శలను ఆయన ఖండించారు. గడిచిన ఏడాదిన్నర కాలంగా అక్రమ గంజాయి పై పోలీస్ అధికారులతో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ అనేకమంది గంజాయి అక్రమంగా అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేసిన సంఘటనలు మీ దృష్టికి రాలేదని విమర్శించారు. పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో కళాశాలలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో కళాజాత ప్రదర్శనను ఏర్పాటు చేసి అక్రమ గంజాయి రవాణాను అరికట్టేందుకు పోలీస్ అధికారులతో సమావేశాలను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ప్రజలలో కూడా మార్పు రావాలని పూర్తిస్థాయిలో గంజాయిని రూపుమాపేందుకు ప్రభుత్వానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కోదాడలో అవినీతి రహిత పాలన కొనసాగుతుందని గత పాలకుల మాదిరిగా అవినీతిమయంగా మారలేదని గుర్తు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజల సంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు. ఉచిత బస్సు ప్రయాణం ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ రుణమాఫీ పంట పెట్టుబడి సహాయం సన్న బియ్యం పంపిణీ ఇలా అనేక పథకాల నేరుగా ప్రజలకు అందుతున్నాయని పథకాలతో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని రాబోయే స్థానిక సంస్థలలో కూడా పూర్తిస్థాయిలో మెజార్టీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు.

## సారాజిపేటలో ఘనంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

జెండా ఎగురవేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



**ఆలేరు, జూలై 7(ప్రజా జ్యోతి):** ఆలేరు మండలం సారాజిపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ మందకృష్ణ మాదిగ గారి చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి, జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, సమాజ హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న మందకృష్ణ మాదిగ గారు ఈ దేశ పేదల ఆకాంక్షల ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన్ని ఆదర్శంగా తీసుకొని అన్ని సామాజిక వర్గాల పేదలు సమానహక్కుల కోసం సమిష్టిగా ఉద్యమించాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చందపల్లి రామ్ నరసయ్య మాదిగ, జిల్లా కో ఇన్చార్జి దుప్పల్లి అనిల్ కుమార్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి మాదిగ, జాతీయ నాయకుడు కందుల శంకర్ మాదిగ, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకుడు చిలుకు స్వామి మాదిగ, చిలుకు కిష్టయ్య మాదిగ, కంతి మహేందర్ మాదిగ, నాయకులు పుట్టల కిష్టయ్య, చిలుకు స్వామి, నాగరాజు, మధు, కంటి సాయి మాదిగ, జేర్రిపోతుల పవన్, కాంతి రాజు, పుట్టల పెంటయ్య, చిలుకు పార్వతమ్మ, పుట్టల లక్ష్మీనరసింహ మాదిగలు పాల్గొనగా, గ్రామ కుల పెద్దలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున హాజరై వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి





మార్క్ చేసిన ఫిర్యాదులను తిరిగి కింది స్థాయికి మార్క్ చేయకుండా ప్రత్యక్షంగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జులై 07(ప్రజాజ్యోతి ప్రతినిధి): ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని తాను మార్క్ చేసిన ఫిర్యాదులను తిరిగి కింది స్థాయికి మార్క్ చేయకుండా ప్రత్యక్షంగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లా స్థాయిలో వచ్చిన ఫిర్యాదులు జిల్లా అధికారులతో పాటు, మండల స్థాయి అధికారులకు మార్క్ చేయడం జరుగుతున్నదని అయితే అలా వచ్చిన వాటిని అధికారులు వారి స్థాయిలోనే పరిష్కరించే చర్యలు తీసుకోవాలని, అలా కాకుండా తిరిగి కింది స్థాయికి పంపించవద్దని, ఒకవేళ సమస్యను పరిష్కరించడంలో ఏమైనా ఇబ్బంది ఉంటే పిర్యాదుదారుకు స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. రేషన్ కార్డుల దరఖాస్తులను పౌరసరఫరాల అధికారులు క్షుణ్ణంగా పర్యవేక్షించాలని, రేషన్ కార్డుకు చేసుకున్న దరఖాస్తు తిరస్కరణకు గురైతే స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు వారి పరిధిలోని కేజీబీవీలను సందర్శించాలని, కేజీబీవీ లలో తక్షణ పనుల నిమిత్తం 20000 రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అయితే సంబంధిత కేజీబీవిల ప్రత్యేక అధికారులు వారికి నచ్చిన పనులు కాకుండా, అవసరమైన వాటిని ప్రతిపాదించాలని సూచించారు .చాలా కేజీబీవీలలో కోతుల బెడద కారణంగా ఫెన్సింగ్ అవసరం ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, సిమెంట్ ఫెన్సింగ్ కు ఎక్కువ ఖర్చు అయ్యే అవకాశం ఉన్నందున, ఇతర ఫెన్సింగ్ ప్రతిపాదించాలని చెప్పారు. కాగా ఈ సోమవారం మొత్తం (70) ఫిర్యాదులు రాగా, రెవిన్యూ శాఖకు (47),జిల్లా అధికారులకు (23) వచ్చాయి. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జె. అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ పీడీ రాజకుమార్, ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# ఆవాజ్ 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




జిల్లా అధ్యక్షుడు ఎంఏ ఇక్బాల్ పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఏ ఇక్బాల్

**ఆలేరు, జూలై 7(ప్రజా జ్యోతి):** గద్వాలలో ఈ నెల 13, 14 తేదీలలో జరగనున్న ఆవాజ్ 3వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ ఇక్బాల్ పిలుపునిచ్చారు. భువనగిరిలోని సుందరయ్య భవనంలో సోమవారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి ఎండి పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ మైనారిటీల సమస్యల పరిష్కారానికి ఆవాజ్ నిరంతరంగా పోరాటాలు చేస్తోందని, వారిపై జరుగుతున్న దాడులను అడ్డుకునేందుకు నిబద్ధంగా కృషి చేస్తుందని తెలిపారు. మైనారిటీలలో అక్షరాస్యత పెంచడం, సామాజిక అసమానతలు తొలగించడం లక్ష్యంగా ఆవాజ్ పని చేస్తోందన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం మైనారిటీలపై కక్ష సాధింపు చర్యలు తీసుకుంటోందని ఆయన విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మైనారిటీల ఇండ్లపై బుల్డోజర్లు నడిపిన చరిత్ర బీజేపీదే అని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలానికి వ్యతిరేకంగా ఆవాజ్ పోరాటం కొనసాగిస్తుందని చెప్పారు. జస్టిస్ సచార్ కమిషన్ నివేదికను ప్రస్తావించిన ఆయన, మైనారిటీల పరిస్థితి దళితుల కంటే దయనీయంగా ఉందని గుర్తుచేశారు. గత పదకొండు సంవత్సరాలలో బీజేపీ పాలకులు మైనారిటీల అభివృద్ధి కోసం ఎటువంటి గణనీయమైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. అంతేగాక, కొంతమంది వర్గాలను రెచ్చగొట్టే విధంగా మూకదాడులకు ప్రోత్సాహం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. దేశ అభివృద్ధికి ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం అవసరమని, దేశంలోని 20 శాతం మైనారిటీలను నిర్లక్ష్యం చేస్తే అది అసమగ్ర అభివృద్ధిగా మిగిలిపోతుందని హెచ్చరించారు. అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందితేనే అది నిజమైన అభివృద్ధి అవుతుందని చెప్పారు. రాష్ట్ర మహాసభల్లో విద్వేషాలు, మైనారిటీలపై దాడులు, లౌకికవాదానికి ఎదురవుతున్న సవాళ్లు, ప్రజాస్వామ్య పరిరక్షణ వంటి ప్రధాన అంశాలపై చర్చలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆవాజ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్కే లతీఫ్, తుర్కకాశిల సంఘం రాష్ట్ర నాయకులు షేక్ ఇమాం పాషా, జిల్లా నాయకులు యూసుఫ్ అలీ, ముక్తార్ హుస్సేన్, ఎండి జహీర్, ఎండి సాజిద్, ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## బహదూర్‌పేట, చిన్నకందుకూరు రోడ్డు సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే

గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



**ఆలేరు, జూలై 7(ప్రజా జ్యోతి):** గత కొన్ని రోజులుగా బహదూర్‌పేట నుండి చిన్నకందుకూరుకు వెళ్లే ప్రధాన మార్గాన్ని ఇద్దరు రైతులు అక్రమంగా కబ్జా చేయడం తో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యను ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిష్కరించారు. 11 రోజులుగా సమస్యను ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలన్న గారి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన స్పందించి, స్వయంగా గ్రామానికి వచ్చి బాధిత రైతులతో చర్చలు జరిపారు. తమ సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన గ్రామస్తులు పెద్ద ఎత్తున ప్రసారమాధ్యమంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వారి ఉద్యమాలు చేపట్టారు. విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో ఆయన స్వయంగా ఇరు పక్షాలతో సమగ్రంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎలాంటి చర్యలకూ తావులేదని స్పష్టం చేశారు. ఇకపై ఆ రహదారిని ఎవ్వరూ అడ్డుకోరాదని, అవసరమైతే రైతులకు నష్టపరిహారం తనవద్దనుంచే చెల్లిస్తానని హామీ ఇచ్చారు. దీంతో సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఈ సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతగా గ్రామ ప్రజలు సోమవారం బీర్ల ఐలన్న గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు, యువత మరియు అఖిలపక్ష నాయకులు పాల్గొనగా, గ్రామవ్యాప్తంగా హర్షాతిరేకాలు వెల్లివిరిశాయి.

## బాసర ఐఐటీలో సీటు గెలుచుకున్న సుమయకు ఘన సన్మానం

సుమయతో భరత్ నగర్ కాలనీవాసులు



**ఆలేరు, జూలై 7(ప్రజా జ్యోతి):** ఆలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన భారత్‌నగర్ కాలనీకి చెందిన విద్యార్థిని ఎం డి సుమయ 10వ తరగతిలో మండల స్థాయిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి, ప్రతిష్ఠాత్మకమైన బాసర ఐఐటీ ( ఆర్ జి యు కె టి)లో సీటు సాధించడం గర్వంగా ఉందని ఆలేరు పట్టణంలోని భరత్ నగర్ కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. సోమవారం వారు సుమయను ఘనంగా సత్కరించారు. కాలానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు పాశికంటి శ్రీనివాస్ ఆమెను శాలువాతో సత్కరించి, నోట్ పుస్తకాలు బహూకరించారు. సుమయ గారి ప్రతిభను ప్రశంసిస్తూ, ఆమె భవిష్యత్తు మరింత ఉజ్వలంగా మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాశికంటి శ్రీనివాస్, భేతి రాములు, ఆడెపు బాలస్వామి, రాచర్ల నర్సింహులు, గుజ్జ అశోక్, గుండు నగేష్, భోగ సంతోష్, మంగళపల్లి వెంకటేష్, ఆడెపు పురుషోత్తం, నారాయణ శంకర్, భేతి గణేష్, గుజ్జ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# జులై 14 నుంచి చేపట్టే ఆర్టిజన్ల సమ్మెను విజయవంతం చేయండి

ఆర్టిజన్లో ఆత్మగౌరవం నిలపండి

సూర్యాపేట జిల్లా కన్వీనర్ కొండ నకులుడు పిలుపు

టీవీ ఏసి జేఏసీ నిరవధిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ




**కోదాడ టౌన్ జూలై 7( ప్రజా జ్యోతి):** సూర్యాపేట: జులై 14 నుంచి చేపట్టే ఆర్టిజన్ల సమ్మెను విజయవంతం చేయాలని టీవీ ఏసి జేఏసీ జిల్లా కన్వీనర్ కొండ నకులుడు పిలుపునిచ్చారు. నిరవధిక సమ్మె గోడ పత్రికను టీవీ ఏసి జెఎసి సూర్యాపేట జిల్లా కోదాడ లో ఆవిష్కరించి మాట్లాడారు. యూనియన్ల కు సంబంధం లేకుండా ప్రతి ఒక్క ఆర్టిజన్ కార్మికుడు యూనియన్ల కు అతీతంగా జూలై 14 వ తేదీ నుంచి సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అలాగే ఒకే సంస్థలో రెండు రూల్స్ తీసుకురావడం అన్యాయమని విమర్శించారు. స్టాండింగ్ ఆర్డర్స్ ను రద్దుచేసి ఏపీ ఎస్ ఈబీ రూల్స్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కన్వర్షన్ అనేది ఉద్యోగ భద్రత, ఆత్మ గౌరవనికి సంబంధించిన అత్యంత కీలకమైన డిమాండ్ అని పేర్కొంటూ జూలై 14 తేదీ నుండి విధులను బహిష్కరించి ముక్తకంఠంతో సమ్మెలో పాల్గొంటామని హెచ్చరించారు. నాడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్టిజన్ అనే ఒక ముద్దు పేరు పెట్టి కార్మికులను నట్టేట ముంచారని వాపోయారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో విద్యుత్ ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేస్తానని పాదయాత్ర సమయంలో హామీ ఇచ్చారని ఇంతవరకు అతిగతి లేదని విమర్శించారు. ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేసి మా ఇంటిలో ద్వీపం వెలిగిస్తారని లేనిపక్షంలో నిరవధిక సమ్మె ఎంత వరకైనా సిద్ధమే అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం హుజూర్నగర్ డివిజన్ కన్వీనర్ పబ్బు మల్లయ్య వైస్ చైర్మన్ విడతల శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు సిహెచ్ రామచంద్రు మునగాల సెక్షన్ లీడర్ బత్తిని రామారావు నడిగూడెం సెక్షన్ లీడర్ సాయి చందు సైదిరెడ్డి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పరిపాలన అధికారులుగా పూర్వ వీఆర్వో, వీఆర్ఏలకు మరో అవకాశం కల్పించండి

రెవిన్యూ శాఖ మంత్రికి వినతిపత్రం అందజేసిన పూర్వ రెవిన్యూ అధికారుల సంక్షేమ సంఘం

రెవెన్యూ శాఖ మంత్రి నేటి సుధాకర్ రెడ్డిని కలిసిన నాయకులు



**ఆలేరు, జూలై 7(ప్రజా జ్యోతి):** పూర్వ గ్రామ రెవిన్యూ అధికారులు (వీఆర్వో), గ్రామ రెవిన్యూ అసిస్టెంట్లు (వీఆర్ఏ) ఎలాంటి షరతులు లేకుండా గ్రామ పరిపాలన అధికారులుగా మరోసారి అవకాశం కల్పించాలని కోరుతూ సోమవారం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలకృష్ణ, మహమ్మద్ నజీర్ లు కలిసి మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రెవిన్యూ శాఖలో పనిచేసిన వీఆర్వోలు, వీఆర్ఏలు ఇతర శాఖలకు బదిలీ చేయబడే వరకు పూర్తిగా రెవిన్యూ శాఖకే సేవలు అందించారని తెలిపారు. వారి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకొని, గ్రామ పరిపాలనలో వారికి మరో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే అర్హత కలిగిన 3500 మందికి గ్రామ పరిపాలన అధికారులుగా అవకాశం కల్పించామని, ఇంకా పూర్వ రెవెన్యూ ఉద్యోగులకు రెవిన్యూ శాఖలో సహాయక పోస్టుల్లో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పూర్వ రెవిన్యూ ఉద్యోగుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా, నల్లగొండ జిల్లా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్పి లకు గౌరవ వేతనం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి



**తుంగతుర్తి, జూలై 7,(ప్రజా జ్యోతి):** ఆర్పి లకు గౌరవ వేతనం రూ 21000 అందించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఆదుకోవాలని ఆర్పీల యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు అన్నపర్తి రాణి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మందుల సామెల్ కు తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుల చెవిటి వెంకన్న యాదవ్ సమక్షంలో వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ... ఆర్పీలకు శ్రీనిధి నుండి పావలా వడ్డీ, వి ఎల్ ఆర్ నుండి వచ్చిన రూపాయలను 6000 జీతాలు అందిస్తున్నారని, ఇట్టి జీతాలు కుటుంబ పోషణకు కష్టమవుతుందని అన్నారు. అన్ని రకాల ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా అన్ని మున్సిపల్ కేంద్రాల్లో నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాలకు తమ సేవలు అందిస్తున్నామని అన్నారు. ఈనెల 14న తిరుమలగిరి మండల కేంద్రంలో సీఎం సభ సందర్భంగా తమ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఆర్పిలు పద్మ ,నాగమణి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రభుత్వం ఖనిజ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో

ఉత్తమ మైనింగ్ ఎన్నిక

2023- 24 ఆర్థిక సంవత్సరానికి గాను డెక్కన్ సిమెంట్స్ మైనింగ్ కి ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డు

కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చే జాతీయ స్టార్ రేటింగ్ అవార్డు స్వీకరించిన సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు, జనరల్ మేనేజర్ మైనింగ్ కళ్యాణ్ చక్రవర్తి.




**పాలక వీడు, జులై 7(ప్రజా జ్యోతి):** భారత ప్రభుత్వ ఖనిజ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్, శాస్త్రీయంగా, స్థిరమైన గనుల అభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో వివిధ ప్రమాణాల ఆధారంగా గనులకు స్టార్ రేటింగ్‌ను అందిస్తోంది. ఈ నేపథ్యంలో, 2023 24 ఆర్థిక సంవత్సరానికి గాను, పాలకీడు మండలంలో ఉన్న డెక్కన్ సిమెంట్స్‌కు చెందిన భవానీపురం సున్నపురాయి గని , ఉత్తమ పనితీరు కనబరిచి ఫైవ్ స్టార్ రేటింగ్ పొందింది. ఈ అవార్డు జూలై 7, 2025న రాజస్థాన్‌లోని జైపూర్‌లో నిర్వహించిన జాతీయ స్టార్ రేటింగ్ అవార్డు ప్రదానోత్సవంలో, సంస్థ వైస్ ప్రెసిడెంట్ (వర్క్స్) ఎన్. శ్రీనివాస రాజు , జనరల్ మేనేజర్ (మైన్స్) డి. కళ్యాణ్ చక్రవర్తి లు అందుకున్నారు. ఈ అవార్డును కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ , కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే , మినిస్ట్రీ ఆఫ్ మైన్స్ సెక్రటరీ వి.ఎల్. కాంతా రావు , అలాగే ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఉన్నతాధికారులు ఎన్ పి. శర్మ , పంకజ్ కుల్ క్షేత్ర తదితరులు హాజరయ్యారు.

## పూర్ణగిరిలో దొంగతనం...

హుండీ ని పగలగొట్టి

దబ్బులు దండుకున్న దొంగలు



**జులై 7(ప్రజాజ్యోతి)** గుర్తుతెలియని దుండగులు హుండీని పగలగొట్టి అందులోని, డబ్బులను ఎత్తుకెళ్లిన సంఘటన భువనగిరి మండల పరిధిలోని నమత్ పల్లి గ్రామంలో పూర్ణగిరి, సుదర్శన లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, భువనగిరి మండలంలోని నమాత్ పల్లి గ్రామంలో గల పూర్ణగిరి స్వయంభు, శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహ ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు హుండీ పగలగొట్టి అందులోని, డబ్బులను ఎత్తుకెళ్లారు. కాగా సోమవారం గుడిని తెరిచి చూడగా,పనిచేసే సిబ్బంది హుండీ పగలగొట్టి ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. సంఘటన స్థలాన్ని సిఐ చంద్రబాబు, రూరల్ ఎస్సై అనిల్ సందర్శించి వివరాలను సేకరించారు. కాగా ఆలయ చైర్మన్ సురేందర్ రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# ఆలేరు 11వ వార్డులో రెండు ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభం

ఇంటి ప్రారంభ పనులకు ముగ్గు పోస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎజాజ్

మొత్తంగా ఇప్పటివరకు 20 ఇండ్లకు భూమి పూజ



**ఆలేరు, జూలై 7(ప్రజా జ్యోతి):** ఆలేరు పట్టణ మునిసిపాలిటీ 11వ వార్డులో సోమవారం రెండు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఇప్పటివరకు ఈ వార్డులో మొత్తం 20 ఇండ్లకు పనులు ప్రారంభమయ్యాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా 11వ వార్డు ప్రజలు ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సేవలందిస్తూ, నిరుపేదల కోసం ఇళ్ల కలను నిజం చేస్తున్న ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి మరిన్ని లబ్ధిదారులకు ఇళ్లు అందించే కృషి చేస్తున్న బీర్ల ఐలయ్య సేవలకు కృతజ్ఞతగా, రాబోయే ఆలేరు మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపించి చైర్మన్ పీఠాన్ని కైవసం చేస్తామంటూ స్థానికులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.ఏ. ఎజాస్, జూకంటి సంపత్, మల్లెల శ్రీకాంత్, బండారి వెంకటేష్, గరికపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగామాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మునగాల జూలై 7(ప్రజా జ్యోతి):-** మునగాల:మండలకేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించడంజరిగింది,1994 సంవత్సరంలో జూలై 7వ తారీఖున మాదిగల మహాత్ముడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారు మాదిగల జాతి ఐక్యత కోసం మాదిగలపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవడానికి మాదిగ జాతి తరతరాలుగా చేస్తూ వస్తున్న బానిస ఉద్యమాన్ని స్థాపించి నేటికీ 30 సంవత్సరాలు పూర్తయిన శుభసందర్భమున మాదిగల ఎమ్మార్పీఎస్ జెండా,ను ఆవిష్కరించడం జరిగింది,ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎం. ఎస్.పి.జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎంఎస్పి ఎం.ఎస్.పి. మండలఅధ్యక్షులు లంజపల్లి శ్రీను, మాజీ మండల అధ్యక్షులు లంజపల్లి పెద్ద శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు లంజపల్లి రవి, ఉపాధ్యక్షుడు నరేందర్, లంజపల్లి ధనమూర్తి, తదితరులు పాల్గొన్నారు.ల

# నాంపల్లిలో సినిమా షూటింగ్ సందడి

డైరెక్టర్ పల్లేటి సుగ్రీవులు (సుగ్ర)



**నాంపల్లి, జూలై , 07 (ప్రజా జ్యోతి):** నాంపల్లి పట్టణ కేంద్రంలో సురా59 సినిమా షూటింగ్ నాలుగవ షెడ్యూల్ సోమవారం ఉదయం నుండి పోలీసు స్టేషన్ సన్నివేశాలను పట్టణ కేంద్రంలోని అంగడి బజార్లో ఒక పురాతనమైన బిల్డింగ్ లో పోలీస్ స్టేషన్ సెటప్ వేసి అత్యాధునిక హంగులతో ఉన్నటువంటి కెమెరాతో చిత్రీకరిస్తున్నట్లు డైరెక్టర్ సుగ్రీవులు తెలిపారు. సీనియర్ నటుడు రేవూరి రమణారెడ్డి పోలీస్ పాత్రలో, జర్నలిస్టుగా కోరే సాయిరాం, బాగ్యశ్రీ, ఝాన్సిల పై కొన్ని సన్ని వేషాలను చిత్రీకరించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకులు సుగ్రీవులు, కో డైరెక్టర్ శివ నాగేంద్ర పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వెన్నెల పల్లేటి బ్యానర్ పై పల్లేటి ముత్తయ్య పుల్లమ్మ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ దాస్ కడియాల, కెమెరామెన్ ప్రవీణ్ చందు, ఉన్నట్లు తెలిపారు. మత్తుకు బానిసలుగా మారిన యువకుల జీవితాలు, వారి కుటుంబాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీస్తాయి అనేదే ఈ చిత్రకథ అని దర్శకుడు తెలిపాడు. ఎన్నో ఫోక్ సాంగ్స్ కు రచయితగా, గాయకునిగా యూట్యూబ్ కు పరిచయ మయ్యాడు దర్శకుడు. మరో అయిదు రోజుల షూటింగ్ జరుగుతుందని డైరెక్టర్ గా తనకు మొదటి సినిమా అని మంచి కమర్షియల్ హంగులతో తెలుగులో సినిమా తెరకెక్కిస్తున్నామని తెలిపారు.

## 50 వేల మందితో సీఎం సభ



**తుంగతుర్తి (తిరుమలగిరి), జూలై 7,(ప్రజా జ్యోతి):** ఈనెల 14 న తిరుమలగిరి మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి సభకు 50 వేలు మందితో నిర్వహించినట్లు ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సోమవారం తిరుమలగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేయబోయే సభా స్థలాన్ని అధికారులతో వెళ్లి పరిశీలించి మాట్లాడారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ తుంగతుర్తి నియోజకవర్గం లోని తిరుమలగిరి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం సంతోషం దాయకమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తుంగతుర్తి నియోజకవర్గం పై ఎనలేని ప్రేమ ఉందని అన్నారు. సభను విజయవంతం చేయడానికి జిల్లా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి బాధ్యత తీసుకున్నారని అన్నారు. సభను విజయవంతం చేసేందుకు గ్రామాల్లోని కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని కోరారు. గత ప్రభుత్వం 14 సంవత్సరాలుగా ఒక రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని ఎద్దేవ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, ఆర్ అండ్ బి ఈ సీతారామయ్య, తాహసిల్దార్ హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, నాయకులు నరేష్, జనార్ధన్ ,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

:ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి



**వలిగొండ జూలై 07(ప్రజాజ్యోతి న్యూస్):** గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక శాసన సభ్యులు కుమ్మగం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని టేకులసోమారంలో ,పహిల్వాన్ పురం,¬ ఒడ్డెరేపాక, సుంకిశాల, పులిగిల్ల గ్రామలల్లో సిసి రోడ్లు ప్రారంభించి, ప్రభుత్వ పాఠశాల ప్రాహరీగోడ నిర్మాణ పనులు, కాంచనపల్లిలో దివీస్ వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన వాటర్ ఫిల్టర్ ప్రారంభం, వెల్వర్తిలో సిసి రోడ్లు, కెర్చుపల్లి లో సిసి రోడ్లు, మొగిలిపాకలో సిసి రోడ్లు ఎం తుర్కపెల్లిలో ప్రభుత్వ పాఠశాలకు ప్రాహరీగోడ నిర్మాణ పనులు, సిసి రోడ్లను ప్రారంభించి,ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని విస్మరించిందని, ప్రతి గ్రామానికి కావలిసిన మౌలిక సదుపాయాలను సమకూర్చుడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు. ప్రతి పేదవారికి అన్ని రకాల సంక్షేమ పథకాలు అందజేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ భీమా నాయక్, శ్రీ మత్స్యగిరి ఆలయ చైర్మెన్ నరేష్ కుమార్ రెడ్డి,మండలపార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, మాజీ ఎంపిపి నూతి రమేష్, నాయకులు గుత్తం లక్ష్మరెడ్డి, కుంభం విద్యాసాగర్ రెడ్డి, తుమ్మల యూగందర్ రెడ్డి, చేగూరి మల్లేశం, చెరుకు శివయ్య, పలుసం సతీష్, నోముల మల్లేశం, చిలుగురి సత్తిరెడ్డి, బంతిని లింగయ్య, సహదేవ, పంచాయతీ రాజ్ ఏ ఈ సందీప్ రెడ్డి, ఎంపిఓ కేదారీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తూ దొంగతనాలు నిందితుల అరెస్ట్



చిట్యాల జూలై 07 (ప్రజాజ్యోతి) గంజాయి తాగుటకు బానిసలై గంజాయి విక్రయిస్తూ తాళం వేసిన ఇండ్లే లక్ష్యంగా దొంగతనాలు చేస్తున్న ఇద్దరు దొంగలను పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. చిట్యాల సిఐ కార్యాలయంలో కేసుకు సంబంధించిన వివరాలను సిఐ నాగరాజు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్యాల మండల పరిధిలోని వట్టిమర్తి గ్రామం కెనరా బ్యాంకు మేనేజర్ గుంటూరు చైతన్య ఇంట్లో లాప్ టాప్,3 వాచ్ లు దొంగిలించబడ్డాయని తెలిపారు. మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదుతో చిట్యాల పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా చిట్యాల గ్రామ శివారులోని రైల్వే స్టేషన్ ఎక్స్ రోడ్డు వద్ద ఇద్దరు వ్యక్తుల వద్ద గంజాయి ఉన్నదనే నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ రవికుమార్ సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్ళి అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరు వ్యక్తులనుపట్టుబడి చేసి వారిని విచారించగా సులభంగా డబ్బులు సంపాదించడానికి గంజాయి వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని ఒక పథకం ప్రకారం సుమారు 1250 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసి గంజాయిని తీసుకొని గంజాయి తాగే వారికి చిట్యాల చుట్టు ప్రక్కల అవసరం ఉన్న వ్యక్తులకు గంజాయిని అమ్మాలని ప్రయత్నం చేస్తున్నామని నేరం అంగీకరించడంతో వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 1.25కేజీ గంజాయి, లాప్ టాప్, 3 వాచ్ లు, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మాదకద్రవ్య వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉక్కుపాదంతో అణిచివేస్తామని, ఎంతటి వారినైనా ఉపేక్షించమని, యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని, గంజాయి,సరఫరా, అమ్మే వ్యక్తుల పైనే కాకుండా, సేవించే/వినియోగించే వ్యక్తుల పైన కూడా చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించడం జరిగింది. నిందితుల వివరాలు: 01) దండుగుల శివ కుమార్ తండ్రి విజయ్ కుమార్, వయస్సు: 23 సంవత్సరములు, కులం: వడ్డెర,వృత్తి: వోడాఫోన్ ఐడియా సేల్స్ మేనేజర్, బిఎన్ రెడ్డి చంపాపేట్, నివాసం: సాయి గణేష్ నగర్ కాలనీ, మందమల్లమ్మ, మీర్‌పేట్, హైదరాబాద్. 02) తలారి మనోజ్ కుమార్ తండ్రి నర్సింహ, వయస్సు: 22 సంవత్సరములు, కులం: -మాదిగ,వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం: బైరంపూర్ గ్రామం, వెల్దండ మండలం, మహబూబ్ నగర్ జిల్లా, ప్రస్తుత నివాసం: క్రిస్టియన్ కాలనీ, బి.ఎన్ రెడ్డి, హైదరాబాద్.ఈ కేసును నల్గొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో నార్కెట్ పల్లి సిఐ కె.నాగరాజు ఆధ్వర్యంలో చిట్యాల ఎస్ఐ, ఎం.రవి కుమార్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ లు మధు, రాంబాబు , రైటర్ వెంకన్న కానిస్టేబుల్ లు ఖలీమ్, సాయి, ఆనంద్, జాన్ రెడ్డి, లను ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ అభినందించారు.

# ఎరువుల కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలి

యూరియా కట్టపై వందరూపాయలు పెంచి అమ్ముతున్న వ్యాపారస్తులు

చోద్యం చూస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు




హుజూర్ నగర్ జూలై 07 (ప్రజా జ్యోతి) వానాకాలం సీజన్ లో ఎరువుల కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలనీ సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయం అనుమాల లింగయ్య భవన్ లో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.యూరియాను వ్యాపారస్తులు, బ్లాక్ మార్కెట్ కు తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నారని, కోదాడ లాంటి పట్టణాలలో వ్యాపారస్తులు సమావేశాలు ఏర్పాటు చేసుకొని యూరియాను విక్రయించబోమని తీర్మానాలు చేసుకొని పత్రికా ప్రకటనలు ఇవ్వటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుందని అన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణలోకి తీసుకొని రాబోయే రోజుల్లో రైతులకు యూరియా కొరత రాకుండా చూడాలని, అలాగే అధిక ధరలకు అమ్మకుండా చూడాలని, ప్రభుత్వం అందుకు తగ్గ ప్రణాళికలను తయారు చేసుకొని రైతులు ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుండు వెంకటేశ్వర్లు దేవరం మల్లేశ్వరి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు యల్లావుల రమేష్, జడ శ్రీనివాస్,దొంతగాని సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 95 ధరఖాస్తులు

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట కలెక్టరేట్, జూలై 07(ప్రజాజ్యోతి):సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరం లో జరిగిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి, వేగవంతంగా అర్జీదారులకి సరియైన సమాధానం ఇవ్వాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తులలో భూ సమస్యల పై 47,ఎంపిడిఓ లకి 13,డి పి ఓ 10,శాఖలకు సంబంధించినవి 25 మొత్తం 95 మొత్తం ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబందిత అధికారులకి పంపించటం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, డి పి ఓ యాదగిరి, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి,డి ఈ ఓ అశోక్, సి పి ఓ కిషన్, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస నాయక్, జగదీశ్వర్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అల్ప్రజోలం నిద్ర మాత్రలు అమ్ముతుండగా పట్టుకున్న పోలీసులు



కోదాడ టౌన్, జూలై 7 (ప్రజా జ్యోతి): నిల్వ చేసి ఉన్న అల్ప్రజోలం నిద్ర మాత్రలు నమ్మదగిన సమాచారం మేరకు నడిగూడెం పోలీసులు సోమవారం పట్టుకున్నారు. కోదాడ పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీధర్ రెడ్డి వివరాలను వెల్లడించారు.నడిగూడెం మండల కేంద్రంలో ఎ-2 నకిరేకంటి బిక్షమయ్య ఎటువంటి అనుమతులు లేకుండా ఇన్వైస్ బిల్లులు లేకుండా తన యొక్క శ్రీ సాయి మెడికల్ జనరల్ షాపు నందు అల్ప్రజోలం నిద్ర మాత్రలు అక్రమంగా నిలువ చేసి ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే ఖమ్మం పట్టణానికి చెందిన ఏ 1 ఎండి షాదబ్ ఖాన్ కు అమ్ముచుండగా సోమవారం మధ్యాహ్నం సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు పట్టుబడి చేసి ఏ 2 వద్ద నుండి 42 షీట్స్ నిద్రమత్తు టాబ్లెట్స్ ను అతని యొక్క మొబైల్ ఫోన్, ఏ 1 నుండి 5 అల్ప్రజోలం ఫోన్ నిద్ర మాత్రలు, అతని మొబైల్ ఫోన్ స్వాధీనం చేసినట్లుగా తెలిపారు. టాబ్లెట్స్ మొత్తం 47 వాటి విలువ సుమారు 3700, రూపాయలు వరకు ఉన్నాయని, ఇద్దరినీ అరెస్టు చేసినట్లుగా రిమాండ్కు తరలించినట్లుగా తెలిపారు కేసు పరివేక్షణ చేసిన మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డిని, నడిగూడెం ఎస్సై అజయ్ కుమార్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని డిఎస్పి శ్రీధర్ రెడ్డి అభినందించారు.

# మహిళలు అన్ని రంగాల్లో స్వశక్తితో ఎదగాలి



అమ్మలాంటి మహిళలకు అండగా ఉంటా

కుట్టు మిషన్ ధ్రువీకరణ పత్రాల పంపిణీలో ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి



**చౌటుప్పల్ జూలై 7 ( ప్రజా జ్యోతి )** మహిళలు అన్ని రంగాల్లో స్వశక్తితో ఎదగాలని మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడు నియోజకవర్గం లో మథర్ ఎ దుకేషన్ మరియు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా స్వయం ఉపాధి టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని రెండు వేల మంది మహిళలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళలు కుటుంబాన్ని చక్కబెట్టుకుంటూనే కుట్టు శిక్షణతో స్వయం ఉపాధిని ఇంటి నుంచే పొందవచ్చన్నారు. మహిళలు కుటుంబ పోషణలో భారం తగ్గుతుందని, కుటుంబాలు త్వరగా ఆర్థికంగా నిలదొక్కుకుంటాయని తెలిపారు. సమాజంలో తల్లి ప్రేమను మించింది లేదు..అమ్మల్లాంటి మహిళల కోసం నేను అండగా ఉంటానన్నారు. మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని, రాష్ట్రంలోని ప్రతి సంక్షేమ పథకాన్ని ఆడబిడ్డల పేరుమీద మంజూరు చేస్తుండటమే దీని నిదర్శనమన్నారు. పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన వారికి పురస్కారాలు అందజేసిన కార్యక్రమంలో 80 శాతం మంది విద్యార్థినులు ఉన్నారన్నారు. మహిళల స్కిల్ డెవలప్మెంట్ కోసం వలిగొండ రోడ్ లో ఒక ఎకరం స్థలాన్ని ప్రభుత్వం తరపున కేటాయించి స్కిల్ డెవలప్మెంట్ కోసం అవసరమైతే 5 కోట్ల వరకు ఖర్చు చేసి భవనం కట్టిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి,మునుగోడు నియోజకవర్గం సమన్వయ కర్త పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ జెడ్పీటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, కాంగ్రెస్ నాయకులు సూర్వి నర్సింహా గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, బోయ దేవేందర్, మాజీ ఎంపిటిసి చిట్టంపల్లి శ్రీనివాస్,ఆదిమహావిష్ణు దేవాలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి,బొబ్బిల్ల మురళీ,సురుగు శ్రీనివాస్, పన్నాల రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై నాణ్యమైన విత్తనాలు

-పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్



**హుజూర్ నగర్ జూలై 07 (ప్రజా జ్యోతి)** ప్రజా ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న కందులు, మినుముల విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జక్కుల నరేందర్ తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న దృష్ట్యా సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై కందులు,మినుముల విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు.విత్తన పంపిణీ సందర్భంగా జక్కుల నరేందర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సకాలంలో ప్రభుత్వ సబ్సిడీతో నాణ్యమైన విత్తనాలు రైతులకు అందిస్తోందని ఇది రైతు మేలు కోరే ప్రభుత్వమన్నారు. కార్యక్రమంలో ఏడిఏ రవి నాయక్, ఎంఏఓ ప్రియతమ్ కుమార్, ఏఈఓలు రమ్య, పర్వీన్ మరియు రైతులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**చండూరు జూలై 7 (ప్రజా జ్యోతి)** మునుగోడు శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారం తో మంజూరి అయినా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్ లు మండలం లోని వివిధ గ్రామాలకు రూ. 613500/ కొరిమి ఓంకారము, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, చండూరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట ఒక వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పోలు వెంకట్ రెడ్డి మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు . శుజావుద్దీన్ , మార్కెట్ డైరెక్టర్ భూతరాజ్ ఆంజనేయులు , మాజి సర్పంచ్ సాపిడి రాములు , మాజి ఎంపీటీసీ విష్ణువర్ధన్ రెడ్డి , మాజి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గజ్జెల కృష్ణారెడ్డి , గ్రామశాఖ అధ్యక్షులు గజ్జెల శ్రీనివాస్ రెడ్డి , ఇటుక శ్రావణ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లెట్ల మారయ్య, బోయపల్లి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## మానవీయ కోణంలో భూ సమస్యలకు పరిష్కారం చూపాలి

రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పనిచేయాలి

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**నల్గొండ జూలై 07(ప్రజాజ్యోతి ప్రతినిధి):** పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో సోమవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ రత్నాకర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## పేద విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

-మాజీ గ్రామ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి




**హుజూర్ నగర్ జూలై 07 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని వేపల సింగారం గ్రామంలో ఉన్న ఆర్సిఎం పాఠశాలకు దూర ప్రాంతాల నుండి చదువును అభ్యసించెందుకు కాలినడకన వస్తున్న విద్యార్థిని విద్యార్థులకు గ్రామ మాజీ సర్పంచ్ అన్నెం శిరీషా కొండా రెడ్డి,ఆర్ సిఎం చర్చి పాదర్ అల్లం బాలరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ ఉషా మాజీ జెడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి చేతుల మీదుగా 20 సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శిరీష కొండారెడ్డి మాట్లాడుతూ చదువును అభ్యసించేందుకు దూరపు ప్రాంతాల నుండి కాలినడకన విద్యార్థిని విద్యార్థులు రావడం వారి మనసును కదిలించిందని వారికి తమ వంతుగా 20 సైకిల్ అందజేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో సారెడ్డి భాస్కరరెడ్డి,ొక్కలశంభిరెడ్డి, కుందురు కోటిరెడ్డి, సాముల హరిలీల, నందిరెడ్డి సైదిరెడ్డి, నాగిరెడ్డి జోజిరెడ్డి, కుందూరు శ్రీనివాస రెడ్డి, ఓబుల్‌రెడ్డి, కర్నాటి శ్రీనివాస రెడ్డి, పెద్దారపు శంఖర్, చడపంపు వెంకటేశ్వర్లు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# రైతాంగ సమస్యలు పరిష్కరించాలంటూ

### తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏఐకేఎఫ్ ధర్నా

**మిర్యాలగూడ,జూలై 07,(ప్రజాజ్యోతి):** రైతాంగ సమస్యలుపరిష్కరించాలని కోరుతూ అఖిల భారత రైతు సమాఖ్య (ఎఐకెఎఫ్)తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం మిర్యాలగూడ తహసిల్దార్ కార్యాలయం ముందు మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు . ఈ సందర్భంగా ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున అందుకు అనుగుణంగా రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు, పరికరాలు, రుణాలు సరైన రీతిలో అందుబాటులో లేవన్నారు. ఈ కారణంగా రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిపై ఆధారపడిన రైతులను కొంతమంది మధ్య దళారీలు వ్యాపారులు, రైతుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వం గత ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు.రైతుకు ప్రకటించిన సమగ్ర వ్యవసాయ రుణ ప్రణాళిక పూర్తిస్థాయిలో ఆచరణకు నోచుకోవడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నమన్నా రు. కౌలు రైతులను గుర్తించి వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలి.కౌలు రైతులకు పంట రుణాలు, రైతు భరోసా రైతు బీమా వర్తింప చేయాలన్నారు. పంట సమగ్ర



వ్యవసాయ ప్రణాళికప్రకటించాలన్నారు. బహుళ జాతి కంపెనీల పురుగు మందుల ధరలు తగ్గించాలన్నారు.ప్రతి గ్రామానికి ఒక వ్యవసాయ అధికారిని నియమించా లని, పోడు భూములు సాగు చేసుకుంటున్నా రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబా నికి రైతు బీమా వెంటనే ఇవ్వాలని, 50 సంవత్సరాలు పైబడిన రైతులకు ప్రతినెల రూ.5,000లు పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐఎఫ్డిబ్ల్యు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, ఎఐఎఫ్డివైఎస్ జిల్లా అధ్యక్షులు కాశీ, ఎఐఎఫ్డిబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు జ్యోతి ఎఐఎఫ్డివై జిల్లా కార్యదర్శి కిరణ్, మౌనిక, గుర్వయ్య, మచ్చ సైదులు, ఇమ్మానుయేల్, శ్రీను పాల్గొన్నారు.

# పుట్టపాక చేనేతకు రెండు జాతీయ అవార్డులు

- ఉత్తమ జాతీయ చేనేత వ్యాపారిగా గజం నరేందర్
- ఉత్తమ జాతీయ యువ చేనేత కళాకారునిగా గూడ పవన్ ల ఎంపిక
- అవార్డులను ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ చేనేత జౌళిశాఖ
- స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డుల ప్రధానం





**సంస్థాన్ నారాయణపురం, జూలై 07, (ప్రజాజ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామ చేనేత కళాకారులకు కేంద్ర చేనేత జౌళిశాఖ ఆధ్వర్యంలో రెండు అవార్డులను ప్రకటించింది. కనుమరుగవుతున్న చేనేత పరిశ్రమలో ఇక్కత్ వస్త్రాల తయారీలో నూతన ఒరవడులతో చేనేత కళాకారులతో వస్త్రాలను తయారు చేయించి కొనుగోలుదారులను ఆకట్టుకుంటూ వస్త్రాలకు కొనుగోలుకు ప్రోత్సహిస్తున్న గజం నరేందర్ ను "ఉత్తమ జాతీయ చేనేత వ్యాపారి"గా గుర్తించి ఎంపిక చేసింది. అదేవిధంగా పుట్టపాక గ్రామానికి చెందిన చేనేత కళాకారుడు గూడ పవన్ సహజ సిద్ధమైన రంగులతో తేలియా రుమాల్ పట్టుచీరను నేశాడు. ఈ చీరను గుర్తించిన గూడ పవన్ ను జాతీయ యువ చేనేత కళాకారునిగా అవార్డుకు ఎంపిక కేంద్ర ప్రభుత్వ చేనేత జౌళి శాఖ ఎంపిక చేసింది. పుట్టపాక గ్రామానికి ఒకేసారి రెండు జాతీయ చేనేత అవార్డులు రావడం పట్ల అక్కడి చేనేత కళాకారులు, ప్రజలు ,నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ పుట్టపాక గ్రామానికి చెందిన పలువురిని పద్మశ్రీ అవార్డులు, ఉత్తమ చేనేత కళాకారుల అవార్డులు అనేకం వరించాయి. తాము చేస్తున్న వస్త్ర వ్యాపారం, తెలియా రుమాల్ తయారీ విధానాన్ని కేంద్ర ప్రభుత్వ చేనేత జౌళి శాఖకు గజం నరేందర్, గూడా పవన్ లు దరఖాస్తు చేసుకున్నారు. దేశవ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను కేంద్ర చేనేత జౌళి శాఖ అధికారులు పరిశీలించిన తర్వాత ఈ అవార్డులకు ఎంపిక చేస్తారు. ఈ ఎంపికలో పుట్టపాక గ్రామానికి రెండు అవార్డులు వచ్చాయి. ఉత్తమ జాతీయ వస్త్ర వ్యాపారిగా గజం నరేందర్ ఉత్తమ జాతీయ చేనేత వ్యాపారిగా అవార్డుకు ఎంపికైన గజం నరేందర్ చేనేత వస్త్రాలను నూతన పద్ధతులలో తయారు చేయించి అమ్ముకాలు చేస్తుంటారు. ఈ వస్త్రాలను దేశ విదేశాలలో అమ్ముతూ చేనేత వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకువస్తున్నారు. దీనిని గమనించిన కేంద్ర ప్రభుత్వం చేనేత జౌళి శాఖ మార్కెటింగ్ ఆధ్వర్యంలో గజం నరేందర్ ను అవార్డుకు ఎంపిక చేసింది. ఆరు నెలలుగా కష్టపడి తయారు చేశా: గూడ పవన్ పుట్టపాక గ్రామానికి చెందిన గూడ పవన్ ఆరు నెలలుగా కష్టపడి 75 వేల రూపాయల ఖరీదు చేసే ప్రకృతి రంగుల తో తయారు చేసిన తేలియా రుమాల్ పట్టుచీర కు జాతీయ యువ చేనేత కళాకారుని అవార్డుకు ప్రభుత్వం ఎంపిక చేసింది. ప్రకృతి నుంచి సేకరించిన రంగులను బంతి పువ్వులో దానిమ్మ పండ్లు, మంజిష్ట వేర్లు, ఇండిగో ఆకులతో రంగులు అద్దడం చేశారు. ఈ చీరలు 16 మోటివేసులతో కొత్త రకంగా చమత్కార్యు తో మగ్గంపైనేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా కష్టపడి చేనేత పనిని మెలకువలు నేర్చుకొని నూతన పద్ధతులతో నేర్చుకొని గూడా పవన్ వస్త్రాలను తయారు చేస్తున్నాడు. జాతీయ అవార్డులకు కేంద్ర ప్రభుత్వ చేనేత జౌళి శాఖ సమాచారం పంపించింది.

## ఆధార్ కేంద్రం లో చోరీ

### 30వేల నగదు,ఎలక్ట్రానిక్ సామాగ్రి ఎత్తుకెళ్లిన దుండగులు



**మిర్యాలగూడ, జులై 07,(ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న మీసేవ ఆధార్ నమోదు కేంద్రంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు తాళాలు పగలగొట్టి విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు ఎత్తుకెళ్లినట్లు నిర్వాహకుడు రమావత్ రాజా తెలిపారు.ఆదివారం సెలవు దినం కావడం తో యధావిధిగా తాళాలు వేసి ఇంటికి వెళ్ళిన రాజు సోమవారం ఉదయాన్నే మీసేవ కేంద్రానికి వచ్చి చూడగా తలుపులు పగలగొట్టి ఉండటంతో లోనికి వెళ్లి చూడగా 2 లాప్టాప్ లు, డెస్క్ హెడ్ కంప్యూటర్లు, ప్రింటర్లు, సెల్ ఫోన్, 30 వేల నగదు దుండగులు అపహరించకపోయినట్లు తెలిపారు. ఈ చోరీపై వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బిక్షం తెలిపారు. నల్గొండ నుంచి క్లూస్ టీమ్ ను రప్పించి ప్రాథమిక ఆధారాలు సేకరించినట్లు తెలిపారు. కాగా గత కొంతకాలంగా మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందని, సరైన రక్షణ లేకపోవడంతో పట్టణం నడిబొడ్డున, రూరల్ పోలీస్ స్టేషన్కు కూతవేటు దూరంలోనే ఉన్న మీసేవ కేంద్రంలో దొంగలు పడటం నిఘా వైఫల్యానికి నిదర్శనమని పట్టణ ప్రజలు చర్చించుకుంటు న్నారు.

## నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలి..!

### అవంతిపురం కేజీబీవీ ని తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్



**మిర్యాలగూడ, జూలై 07,(ప్రజాజ్యోతి):** విద్యార్థులకు పరిశుభ్రమైన నాణ్యమైన భోజనం అందించాలని మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి కోరారు. సోమవారం మిర్యాలగూడ మండలం అవంతిపురంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి)ని సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గదిలో వంట చేసే విధానం వంటకు ఉపయోగించే సరుకులు, కూరగాయల నాణ్యత పరిశీలించారు. వంట చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. డ్రైనేజ్, పాఠశాలకు క్రీడా మైదానం ప్యూరిఫైడ్ వాటర్ సౌకర్యం ను పరిశీలించారు.పాఠశాల రికార్డులు తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు బోధన, విద్యార్థుల సామర్థ్యం పరిశీలించేందుకు విద్యార్థినిలను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పార్వతి,ఉపాధ్యాయుల కు సూచనలు చేశారు. పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలు తొలగించాలని కోరారు. మధ్యాహ్నంవిద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లావూరి బాలునాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జూలై 9 జయప్రదం చేయాలి

ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దోటి వెంకన్న

**చండూరు జూలై 7 (ప్రజా జ్యోతి)** 2025 జూలై 9 న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రద చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దోటి వెంకన్న అన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న పరిస్థితిని సముచితంగా పరిశీలించిన తర్వాత, దేశంలోని బాధ్యతాయుతమైన దేశభక్తి పౌరులలో అంతర్భాగంగా కార్మిక కోడ్‌ల అమలు, కార్మికులు, రైతులు, సాధారణంగా ప్రజల ఇతర చట్టబద్ధమైన డిమాండ్లకు వ్యతిరేకంగా జూలై 9, 2025 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహించాలని కోరారు. కేంద్రంలో, అనేక రాష్ట్రాలలో ప్రభుత్వాలచే చురుకుగా మద్దతు ఇవ్వబడిన యజమానుల వర్గం అన్ని సంస్థలలోని కార్మికులు మరియు ఉద్యోగులపై దాడులను కొనసాగిస్తోంది. పని గంటలను ఏకపక్షంగా పెంచుతున్నారుబీ చట్టబద్ధమైన కనీస వేతనాలు మరియు సామాజిక భద్రతా ప్రయోజనాలను ఉల్లంఘిస్తున్నారు. కార్మికులను, ముఖ్యంగా కాంట్రాక్టు కార్మికులను శిక్షార్హత లేకుండా తొలగించారు. ఇవి అపఖ్యాతి పాలైన కార్మిక కోడ్‌లను బ్యాక్‌డోర్ ద్వారా అమలు చేయడానికి జరుగుతున్న దారుణమైన ప్రయత్నాలు తప్ప మరొకటి కాదు. అదే సమయంలో కార్మిక సంఘాలు పదే పదే ఒప్పించినప్పటికీ, దేశంలోని అన్ని రంగాల నుండి సమ్మె నోటీసులు అందుకున్నప్పటికీ, ప్రభుత్వం కేంద్ర కార్మిక సంఘాలను కలవడానికి, సంప్రదించడానికి లేదా భారత కార్మిక సమావేశాన్ని నిర్వహించడానికి పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో, దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక ప్రజలు, వారి యూనియన్లు సార్వత్రిక సమ్మెకు తమ సన్నాహాలను తీవ్రంగా కొనసాగించాలని మరియు జూలై 9, 2025న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు పిలుపును భారీ



విజయవంతం చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు మరియు స్వతంత్ర రంగాల సమాఖ్యలు/సంఘాల ఉమ్మడి వేదిక పిలుపునిచ్చింది. అదే సమయంలో, కార్మిక సంఘాల ఉద్యమం యొక్క సానుకూల విధానాన్ని భారత ప్రభుత్వం ప్రతిస్పందించాలని మరియు కార్మిక కోడ్‌లు, పని పరిస్థితులు మరియు కార్మికుల హక్కులకు సంబంధించిన ఇతర చట్టబద్ధమైన డిమాండ్లు, వ్యక్తిగతంగా మరియు సమిష్టిగా, ఏకపక్షంగా ముందస్తు చర్యలు తీసుకోకుండా ఉండాలని మరియు దేశం మొత్తం ఎదుర్కొంటున్న ఈ క్లిష్ట సమయంలో ఎలాంటి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడవద్దని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లై కార్మికులు కుక్కల నాగార్జున, కావలి శ్రీను, గంట కప్పు ధర్మ, నీలకంఠం నాగరాజు, కావలి కుమార్, కల్లెట్ల నరసింహ, బొడ్డు కావలి గోపి, శంకర్, కావలి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ మండలం కొండమడుగులో అక్రమాలపై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సీరియస్.



**భువనగిరి,జూలై 7(ప్రజాజ్యోతి)** బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ పంచాయతీ లో పలు అక్రమాలకు పాల్పడిన గ్రామ పంచాయతీ సెక్రెటరీ అలివేలు ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్. కొండమడుగు మండల పంచాయతీ అధికారి, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి మాజిద్ ను ఎందుకు సస్పెండ్ చేయకూడదో తెలపాలంటూ షోకాజ్ నోటీసులు జారీ చేసిన జిల్లా కలెక్టర్,కొండమడుగు సెక్రెటరీ పై సమగ్ర విచారణ జరపాలని డిప్యూటీ సీఈవో విష్ణువర్ధన్ రెడ్డి కి ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్,యాదాద్రి భువనగిరి జిల్లాలో మేజర్ గ్రామ పంచాయతీలలో ఇటువంటి వాటిపై విచారణ జరపాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ భాస్కర రావుకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో అధికారులు అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు.

## పుట్టగొడుగుల్ల పుట్టుకొస్తున్న

# ప్రైవేటు ఆసుపత్రిలు

**భువనగిరి,జూలై 7(ప్రజాజ్యోతి)** భువనగిరిలోని గాయత్రి ఆసుపత్రిపై ఎస్ఓటీ పోలీసులు,అర్ధరాత్రి సోదాలు నిర్వహించారు.ఈ దాడుల సమయంలో ఆసుపత్రిలో ఇద్దరు మహిళలకు అక్రమంగా అబార్షన్ చేస్తున్న ఘటనను పోలీసులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు.ఈ ఘటనలో ప్రధాన నిందితుడిగా డాక్టర్ శివకుమార్ ను పోలీసులు గుర్తించి.అతనిని భువనగిరి టౌన్ పోలీసులకు హ్యాండోవర్ చేశారు.డాక్టర్ శివకుమార్ అరెస్ట్ అవ్వడం ఇది మొదటి సారి కాదు.2022లో ఆలేరులో ఓ బాలికకు,అక్రమ అబార్షన్ నిర్వహించిన సమయంలో కూడా ఇతను రెడ్ హ్యాండెడ్గా దొరికిపోయాడు. అప్పట్లో అతను నిర్వహిస్తున్న 'స్వాతి హాస్పిటల్'ను వైద్యాధికారులు సీజ్ చేశారు.అనంతరం డాక్టర్ శివకుమార్ తన అసలు పేరు, హాస్పిటల్ పేరు మార్చి, గాయత్రి ఆసుపత్రిగా మళ్లీ ప్రారంభించాడు.ప్రస్తుతం ఆయన ప్రతి అబార్షన్ కు రూ.50,000 వసూలు చేస్తూ వైద్యం అందిస్తున్నట్టు సమాచారం. యాదాద్రి జిల్లా డిప్యూటీ డి ఎం హె చ్ ఒ యశోద యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో అనుమతులు లేకుండా ఆస్పత్రులు నిర్వహిస్తే,కఠిన









చర్యలు తప్పవని ఆస్పత్రి లైసెన్స్ రద్దు చేస్తామని తమ వైద్యవృత్తి చేయకుండా పర్మనెంట్ గా వారి సర్టిఫికెట్లను క్యాన్సల్ చేస్తామని హెచ్చరించారు. ఆసుపత్రి వారు సర్టిఫికెట్లు ఒకరి పేరు మీద ఆస్పత్రి నిర్వహించేది.వేరే వారు అయితే మాత్రం తెలిపారు. ఈరోజు గాయత్రి ఆసుపత్రిలో ఇద్దరు మహిళలకు డాక్టర్ శివకుమార్, అబార్షన్ మేము చేసిన ఎంక్వయిరీ లో నిజ నిర్ధారణ జరిగిందని, అసలు గాయత్రి ఆసుపత్రికి పర్మిషన్ లేదని ఆసుపత్రి చేస్తున్నట్లు తెలిపారు. భువనగిరి పట్టణ సీఐ రమేష్ భువనగిరి పట్టణం లో ని గాయత్రి, ఆసుపత్రి డాక్టర్ శివ కుమార్ ఇద్దరు మహిళలకు అబార్షన్ లు చేసాడని. తమ దృష్టికి వచ్చిందని, పట్టణం లోని దయాగ్నోస్టిక్ సెంటర్ ల్యాబ్ నిర్వాహకులు, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు, ఆడ మగ అని, తెలుసు కోవడానికి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే వారిపై, మరియు అబార్షన్ లు చేసిన డాక్టర్ ల పై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని ప్రయివేట్ ఆసుపత్రి డాక్టర్ లను, దయాగ్నొస్టిక్ సెంటర్ వాళ్లను హెచ్చరించారు.


## రెండు ట్రాక్టర్లు,కారు ఢీ

### పదిమందికి గాయాలు

### ఇద్దరి పరిస్థితి విషమం

### ఆసుపత్రికి తరలింపు





**గరిడేపల్లి,జూలై 7,(ప్రజా జ్యోతి):** రెండు ట్రాక్టర్లు,కారు ఢీ కొట్టిన సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారి గూడెం గ్రామ శివారులో సోమవారం రాత్రి జరిగింది. వివరాలిలా ఉన్నాయి హుజూర్నగర్ నుంచి మిర్యాలగూడ వైపుకు వస్తున్న కారు ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ను ప్రమాదవశాత్తు ఢీ కొట్టిగా అదే సమయంలో ట్రాక్టర్ వెనుక మరో ట్రాక్టర్ ఉండడంతో ముందు ట్రాక్టర్ ను ఢీకొన్నగా ఈ ప్రమాదంలో కారు లో ఉన్న జార?ండ్ రాష్ట్రానికి చెందిన పదిమంది తీవ్ర గాయాలపాలయ్యారు. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరిలో ఒక్కరు కోదాడ కు చెందిన వారు గా మరొకరు జార?ండ్ కి చెందిన వారి పరిస్థితి విషమంగా ఉండడంతో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు.జరిగిన ప్రమాద సంఘటనను తెలుసుకున్న ఎస్సై చలికంటి నరేష్ వెంటనే పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకొని గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించారు. కారులో ప్రయాణిస్తున్న వారంతా జార?ండ్ రాష్ట్రానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు.

# జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం

**చండూరు జూలై 7 (ప్రజా జ్యోతి):** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని జూలై 9 న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలంపిలుపునిచ్చారు. సోమవారం చండూరు మండల కేంద్రంలో సిఐటియు, రైతు సంఘం, కల్లుగీత కార్మిక సంఘం, ప్రజానాట్యమండలి, క్షౌరవృత్తిదారుల సంఘం, రజక వృత్తిదారుల సంఘం, వృత్తిదారుల సంఘం, కంసలి సంఘం ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ స్థాయి ప్రజా సంఘాల సమావేశం నాంపల్లి చంద్రమౌళి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని ఆరోపించారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా వంద సంవత్సరాల లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని అన్నారు. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లుగా కార్మిక వర్గం చేస్తున్న ఆందోళన పోరాటాలతో లేబర్ కోడ్ ల అమలు ఐదు సంవత్సరాలు ఆలస్యమైనా వాటిని ఇప్పుడు అమలు చేస్తూ పూర్తిగా కార్మిక హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు జూలై 9 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయని వాటిని నల్గొండ జిల్లాలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిలిందని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్ లు అమలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. సామాజిక భద్రతా పథకాలుకు నిధులు తగ్గిస్తున్నది కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ చేసిన కార్మిక సంఘాలు రద్దు చేసేందుకు బలితెగించిందని విమర్శించారు. చట్టాలు అమలు చేయని యాజమాన్యాలకు శిక్షలు తగ్గించడం కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటేట్ విభాగంగా మార్చడం, స్కీం వర్కర్లను కార్మికులకు గుర్తించకుండా వెట్టివాకిరి చేసే విధంగా లేబర్ కోడ్ లను రూపొందించారని అన్నారు. కార్మికుల సమ్మెకు నిర్వీర్యం చేస్తూ సమ్మె చేయలేని పరిస్థితులను ఈ కోడు ద్వారా కల్పించి కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అందుకే ఈ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు కార్మిక వర్గం అంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ, సీఐటీయూ సీనియర్ నాయకులు మోగుదాల వెంకటేశం, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నాయకులు అయిత గోని మల్లేష్, తందారుపల్లి యాదయ్య, చెనగొని వెంకన్న, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, సొసైటీ అధ్యక్షుడు నక్కర కంటి బిక్షమయ్య, రైతు సంఘం నాయకులు బుచ్చిరెడ్డి, రాఘవేంద్ర, తెలుసూరి సైదులు, రజక వృత్తిదారుల సంఘం నాయకులు పగిళ్ల మధు, గొర్రెల మేక మేకల పెంపకదార సంఘం నాయకులు వల్లూరి శ్రీశైలం, వృత్తిదారుల సంఘం మునుగోడు నియోజకవర్గం ఉపాధ్యక్షులు రామలింగా చారి, కుమ్మరి వృత్తి సంఘం నాయకులు చిట్టి మల్ల లింగయ్య, క్షౌర వృత్తిదారుల సంఘం నాయకులు జగదీష్, మున్సిపల్ యూనియన్ నాయకులు యాదయ్య, నాగరాజు, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు సాయం కృష్ణయ్య, నగేష్, బిక్షమయ్య,తదితరులు పాల్గొన్నారు.



## ఇంకా దొరకని 8 మంది ఆచూకీ

**హైదరాబాద్ :** గాచి పరిశ్రమ లాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకూడదు. ఎక్కడి నుంచో పొట్టకూటి కోసం వచ్చిన కార్మికులు అగ్నికి ఆహుతి అయ్యారు. చెట్టంత మనిషిని, చివరికి మాంసం ముద్దలాగా ఓ చిన్న పెట్టెలో పెట్టి ఇస్తే ఆ కుటుంబ సభ్యుల ఆవేదన అంతా ఇంతా కాదు. సిగాచి ప్రమాదంలో ఆప్తులను కోల్పోయిన వారి వేదన మాటల్లో వర్ణించలేం. మరణించిన వారిని కడసారి చూసుకునే అవకాశమూ దక్కలేదని చాలా మంది తల్లడిల్లుతున్నారు. ఇప్పటి వరకు 42 మంది చనిపోయారని అధికారులు ప్రకటించారు. వీరిలో అత్యధికుల మృతదేహాలను వస్త్రాల్లో కట్టి ఇచ్చేశారు. ముఖాలనూ గుర్తుపట్టలేని పరిస్థితి ఉండటంతో.. అలాగే తీసుకెళ్లి అంత్యక్రియలు చేశారు. ఈ ప్రమాదంలో ఆచూకీ గల్లంతయిన తొమ్మిది మందికి సంబంధించి కేవలం ఎముకలు, ఇతరత్రా అవశేషాలు మాత్రమే దొరికాయి. ఒకే ఒక్క అస్తిక ఇచ్చినా, అంత్యక్రియలు నిర్వహించి, వారి ఆత్మలు శాంతించేలా చూస్తామని కుటుంబసభ్యులు రోదిస్తూ వేడుకుంటున్నారు.ప్రమాదస్థలిలోని శిథిలాలను అధికారులు జల్లెడ పట్టారు. మట్టిని కూడా తవ్విపోశారు. ఎట్టకేలకు పదుల సంఖ్యలో ఎముకలు, ఇతర అవశేషాలను సేకరించారు. డీఎన్?ఏ పరీక్షలకు పంపారు. ఆ ఫలితాలను రక్తసంబంధీకుల డీఏఎన్? తో మ్యాచ్? చేస్తున్నారు. తొమ్మిది మంది ఆచూకీ దొరక్కపోగా.. వారిలో కేవలం ఒకే ఒక్కరి డీఎన్?ఏ అవశేషాలతో సరిపోయింది. దొరికిన ఎముక యూపీకి చెందిన చికెన్? సింగ్ దేనని అధికారులు ప్రకటించారు. మిగతా ఎనిమిది మంది గురించి నిర్ధారించాల్సి ఉంది.

## అగ్రరాజ్యంలో జాత్యాహంకారం

**హైదరాబాద్ :** వలస దారులకు ప్రపంచ కేంద్రంగా ఉన్న .. అమెరికాలో కూడా అక్కడి జాత్యాహంకారం పెరిగిపోతోంది. తాజాగా ఓ నిజామాబాద్ యువకుడికి ఎదురైన పరిస్థితి సోషల్ మీడియాలో వైరల్ మారింది. ఓ అమెరికన్.. యూ ట్యూబ్ కోసం వీడియో తీసుకుంటూ ఓ దుకాణం దగ్గర తనకు కనిపించిన యువకుడ్ని దబాయించాడు. అమెరికాకు ఎందుకొచ్చావ్.. తిరిగి నీ ఇండియాకు వెళ్లిపో అని మండిపడ్డాడు. మా అమెరికాలో మీ భారతీయులు ఎక్కువ మంది ఉన్నారు..ఎక్కడ చూసినా కనిపిస్తున్నారని అన్నాడు. మీరు ఇక్కడ ఉండటం నాకు నచ్చట్లేదు, తిరిగి వెళ్లిపోండి..మా దేశస్థులు బ్రౌన్ పీపుల్ని భరించలేకపోతున్నామని వ్యాఖ్యలు చేశారు. ఈ వీడియోను ఆ అమెరికన్ వీడియోలో పెట్టుకున్నాడు. ఆ వీడియో క్లిప్ వైరల్ గామారింది. కొంత మంది ఈ వీడియోకు తెలంగాణలో పరిస్థితుల్ని ముడిపెట్టి విమర్శిస్తున్నారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు చేస్తున్న వ్యాఖ్యలను చతూపించి.. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికాలోనూ ఏర్పడుతున్నాయని అంటున్నారు. అమెరికాలో పెద్ద ఎత్తున భారతీయులు నివాసం ఉంటున్నారు. అమెరికాలో తెలుగు మాట్లాడే వారి సంఖ్య దాదాపు 12.3 లక్షలు గా ఉందని యూఎస్ సెన్సస్ బ్యూరో డేటా ఆధారంగా స్టాటిస్టికల్ అట్లాస్ రిపోర్ట్ రికార్డుల ప్రకారం చెబుతున్నారు. ఈ సంఖ్య 2016లో 3.2 లక్షల నుండి నాలుగు రెట్లు పెరిగింది, ఇది తెలుగును అమెరికాలో 11వ అత్యంత మాట్లాడే విదేశీ భాషగా, భారతీయ భాషలలో హిందీ, గుజరాతీ తర్వాత మూడవ స్థానంలో నిలిపింది. వీరంతా అక్కడ స్థిరపడిన వారే.. చదు?కోవడానికి ప్రతీ ఏడాది పెద్ద ఎత్తున వెళ్తున్నారు.

## లోయర్ మానేరు డ్యాం పరిసరాల్లో కార్యక్రమంలో మొక్కలు నాటిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

**కరీంనగర్ :** వన మహోత్సవంలో భాగంగా వాకింగ్ ట్రాక్ వద్ద 2 వేలకు పైగా మొక్కలు మహిళలు నాటారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి , ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సాట్ చైర్మన్ శివసేన రెడ్డి,కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజేంద్ర నగర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో మొక్కలు నాటి వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మన ప్రాంతమంతా పచ్చదనం తో కాలుష్య రహితంగా మంచి వాతావరణంలో ఉండాలంటే మొక్కలు నాటాలి. మనం పిల్లలని పెంచుకునే విధంగా మొక్కలను పెంచుకోవాలి. బర్త్ డే లకు, పెళ్లి రోజులకు, ప్రత్యేక రోజులకు మొక్కలు నాటాలి. ఒక మొక్కను నాటి దానిని పెంచడం ఒక బాధ్యత గా పిల్లలని పెంచినట్టు పెంచాలి. దేశ రాజధాని ఢిల్లీలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యంతో అక్కడ ఉండే పరిస్థితి లేదని అన్నారు. తెలంగాణ లో కాలుష్య రహితంగా ఉండాలని ప్రభుత్వాలు అనేక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. మొక్కలు నాటడానికి వన మహోత్సవం కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో వార్డు లో ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలి. మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాలి జిల్లాలో ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలి అందరూ సామాజిక బాధ్యతగా తీసుకొని అందరూ పాల్గొనాలి. రాజకీయ నాయకులు, అధికారులు, మహిళా సంఘాలు మొక్కలు నాటాలి. మొక్కలు నాటేల అధికారులు విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించాలి అన్నారు.

## ములుగులో టెన్షన్

**వరంగల్ :** ములుగు జిల్లాలో టెన్షన్ టెన్షన్.. నెలకొంది. కాంగ్రెస్ లిబి ఃఖీూ వార్‌గా మారింది రమేష్ అనే యువకుడి ఆత్మహత్య. పోటాపోటీకి నిరసనలకు పిలుపునిచ్చాయి ఇరుపార్టీలు. దీంతో స్థానికంగా టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇందిరమ్మ ఇంటి కోసం రమేష్ అనే వ్యక్తి సూసైడ్ చేసుకోవడం రాజకీయ దుమారం రేపుతున్నది. నేడు బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. ఃఖీూను అడ్డుకునేందుకు చలోములుగుకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. నేడు మంత్రుల పర్యటనతో స్థానికంగా టెన్షన్ వాతావరణం నెలకింది. దీంతో పోలీసులు ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ములుగు జిల్లా వ్యాప్తంగా సిటీ పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నారు పోలీసులు. ఈ నెల 31వ తేదీ వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శబరీష్ తెలిపారు. నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, ధర్నాల పై నిషేధం విధించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ముందస్తుగా పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ములుగుకు వచ్చే అన్ని దారులలో ప్రత్యేక పోలీస్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేశారు.కాగా, ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన చుక్కా రమేశ్ (29) హైదరాబాద్‌లో ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు. ఇటీవల ఇంటికి వచ్చిన ఆయన, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలో తనపేరు లేకపోవడంపై మనస్థాపం చెందాడు. అధికారులను, స్థానిక నాయకులను సంప్రదించినా చుక్కెదురైంది. దీంతో ఎవరెవరికి ఇళ్లు వచ్చాయనే అంశంపై 'చల్వాయి సమాచారం' అనే వాట్సాప్ గ్రూపులో స్థానిక కాంగ్రెస్ నాయకులకు రమేశ్ మధ్య వాదోపవాదాలు జరిగినట్లు తెలుస్తోంది. అనంతరం పస్రా పోలీసులు రమేశ్ ఇంటికి వచ్చి ఇతరులను కించపరిచే పోస్టులు పెట్టొద్దని హెచ్చరించి వెళ్లారు.పోలీసులు అతడి ఫోన్‌ను తీసుకెళ్లారని గ్రామస్థులు చెబుతుండగా, తాము తీసుకోలేదని పోలీసులు చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం రమేశ్ ఇంట్లో ఉరి వేసుకున్నారు.